# 'రైలుపట్టాలు'

కొలెప్ర శివ శేఖర్

మీలో ఎవరైనా - ఎప్పుడైనా పశ్చిమ గోదావరి జిల్లాలో వున్న 'పాలకొల్లు' అనే వూరు వెళ్ళారా?

వెళితే—

ఆ వూళ్ళో రైలు దిగి సరదాగా రోడ్ మీంచి నడిచి వస్తుంటే రైల్వే క్వార్టర్స్ దాటగానే ఎడమ పక్కగా కొన్ని పూరి గుడిసెలు కనిపిస్తాయి. గుడిసెలు అంటే మరి పెద్దవి కావు—బోర్లించిన మట్టి గిన్నెల్లా వుండి కేవలం యిద్దరే యిద్దరు మనుషులు పట్టగలిగేంత బహు చిన్నవి!

ఆ గుడిసెల్లో కాపురం వుండేది కొందరు లేబర్ జనం. అయితే మరి కొందరు ముష్టెత్తుకొని బ్రతికే వాళ్ళు మరియు దొంగ సాధువులు, ఎప్పట్నుంచో వాళ్ళు అక్కడ శాశ్వత నివాసం ఏర్పరచుకున్నారు.

ఇక గుడిశల్ని పక్కకి పెట్టి మనం వూళ్ళోకి వెళ్తే....ఆ....వూళ్ళో వున్న వింతల్ని విశేషాల్ని చెప్పడానికి నేనేమీ గైడ్‌ని కాను.

మీ రెప్పుడైనా—

సాయంత్రం పూట....రెండు జేబుల్లోనూ చేతులు పెట్టుకొని .... చిన్నగా విజిల్ వేసుకుంటూ కెనాల్ రోడ్ మీంచి నడిస్తే....పక్కనే వున్న పెద్ద కాలువ పొడవునా అనేక మంది స్నానాలు చేస్తూ కనిపిస్తారు.

శ్రమ అనుకోకుండా ఇంకాస్త ముందుకు వెళ్తే కుడిచేతి పక్కగా కుళాయి చెరువు కనిపిస్తుంది.

కుళాయి చెరువుకి చివరగా ఓ పెద్ద వీధి కనిపిస్తుంది. అది బ్రాడీపేట మొదటి లైను!

ఆ వీధిలో వున్న చాలా బిల్డింగ్స్‌లో కొంచెం మోడ్రన్‌గా కనిపించే బిల్డింగ్ ఒకటి వుంది.

మీరు ఆ వీధిలోకి వెళ్తే ఆ బిల్డింగ్ కొట్టొచ్చినట్టు కనబడుతుంది.

బ్రాడీపేట మొదటి లైన్‌లో వున్న మోడ్రన్ బిల్డింగ్‌కి, రైల్వే స్టేషన్ రోడ్ పక్కగా వున్న గుడిసెలకి సంబంధం ఏమిటా అని ఆలోచిస్తున్నారా....?

నిజానికి ఏటువంటి సంబంధం లేదు.

కానీ—

కథరీత్యా కొంతవ మాత్రం వుంది.

ఇక అసలు కథలోకి వెళ్తే....!

నేను మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పెరిగాను. దుస్తులకి, చదువుకి, జేబులో చిల్లర ఖర్చులకు లోటులేకుండా మా పెద్దవాళ్ళు నన్ను పెంచారు.

ఊహ తెలియక ముందే కాదు- తెలిసి పదహారేళ్ళ అనుబంధం ఆ పరిసరాలతో నాకు వుంది. ఉదయం ఆరుగంటలకేలేచి రైల్వే ట్రాక్ పొంబడి అలా నడుచుకుంటూ ఔటర్ సిగ్నల్ దాటి వెళ్ళటం.... ఏడున్నర అవగానే రైల్వే గేటు దగ్గరున్న ఐరన్ రైలింగ్ మీద కూర్చోవటం....!

అక్కణ్నుంచి చూస్తుంటే.... ఇటు భీమవరం వెళ్ళే రోడ్.... అటు అదే రోడ్ వూళ్ళోకి వెళ్ళడం.... ఎడం చేతివేపు కొద్ది దూరంలో రైల్వే స్టేషన్.... ముందుకుచూస్తే పెద్ద నిద్ర గన్నేరు చెట్టు.... దాని కిందగా ముష్టివాళ్ళ సమిష్టి కుటుంబాలు.... చెట్టును దాటి చూపుల్ని యింకా ముందుకు సారిస్తే.... స్టేషన్‌కి వెళ్ళే సిమెంట్‌రోడ్.

ఖచ్చితంగా ఆ రోడ్‌మీదే నాచూపులు నిలిచి పోయేవి.

ఏడుగంటల ముప్పై నిమిషాలకి....

నా కళ్ళు మెరిసేవి.

నా గుండె స్పందించేది.

మెయిన్‌రోడ్ మీంచే సిమెంట్ రోడ్ మీదకు సున్నితమైన పాదాలు నిశ్శబ్దంగా అడుగు పెట్టేవి. మందార వర్ణాన్ని అద్దుకున్న ఆ పాదాలు కాంక్రీట్ రోడ్‌మీద కందిపోవుకదా అనిపించేది నాకు.

పుస్తకాల్ని ఎత్తైన ఎదకు హత్తుకుంటూ.... ఎర్రని పెదవులమీద చిరునవ్వు అద్దుకుంటూ ...కన్నులతో ఓరగా నన్ను చూస్తూ....మెల్లిగా కదలి వెళ్ళిపోయే వాణి !

ఏళ్ళ తరబడి.... అదే రోడ్‌న....అదే సమయంలో ఆమె నడిచి వెళ్ళటం....

ఏళ్ళ తరబడి.... నేను అదే రైలింగ్‌మీద కూర్చోవడం.... ఆమె రాకను గమనించడం....

ఇది నిత్యం జరుగుతున్నదే !

వాణి అంటే నాకు యిష్టం- ప్రేమ !

నేనంటే వాణికి ప్రేమ- యిష్టం !!

ఆమె ప్రతి ఉదయం ట్యూషన్‌కి వెళుతుంది.

నేను ప్రతి ఉదయం ఆమెకుస్వాగతం చెప్తాను.

కానీ—

రోడ్ మీద మేమిద్దరం ఎన్నడూ మాట్లాడుకోలేదు- అందుకు ప్రయత్నించ లేదు కూడా!

మూగగాచూపుల్ని కలుపుకుంటూ.. మౌనంగా మాట్లాడుకుంటూ.... నిశ్శబ్దంగా నవ్వుకుంటూ- ఈ మౌనరాగాల వెనుక ఎంత ఆనందం.

ఈ నిశ్శబ్ద స్వరాల మాటున ఎంతఅభిమానం.

అది ప్రేమించే హృదయాలకే తెలుస్తుంది.

ఇప్పటిదా మా కలయిక .... పదేళ్ళనాటి పాతది.

బాల్యంలో పరిచయం-

ఇప్పుడు పెద్దవాళ్ళం అయ్యాం!

డిగ్రీ చదువుతున్నాం....

మరో ఏడాదికి మా చదువులు అయిపోతాయి.

ఆపై నా వుద్యోగాన్వేషణ.

అనంతరం-

పెళ్ళి చేసుకోవాలనే మా నిర్ణయం!

వాణి వెళ్ళిపోయింది స్టేషన్ వేపు రైలు పట్టాల్ని దాటుకుంటూ ఆ పక్కగా వున్న లజపతిరాయ్ పేటలోకి.

నిద్రగన్నేరు చెట్టుకింద ముష్టివాళ్ళు-సిమెంట్ రోడ్కి అవతలగా కనబడుతున్న పూరిగుడిసెలు.

కుష్టువాళ్ళ సమూహం ఒక పక్కగా - కాస్త దూరంగా సాధారణమైన ముష్టివాళ్ళు - సాధువులు .... వాళ్ళని చూస్తుంటే ఇండియాలో వున్న దరిద్రం అంతా అక్కడే వుందనిపిసుంది.

ఈ అడుక్కునే జనం ఈ రోజు ఎక్కువగానే వుంటారు. కారణం ఇవాళ శనివారం .... సంతరోజు!

స్టేషన్లో రాబోయే ట్రైన్కి గంటకొట్టారు.

నేను రైలింగ్ దిగిపోయాను.



దిగుతూ....దిగుతూ .... ఒకేఒక్క క్షణం ముష్టివాళ్ళ సమూహాన్ని తాకాయి నా చూపులు.

నాలో చిన్న వులికిపాటు....

ఈసారి పరీక్షగా చూశాను....

సందేహం లేదు.

ఆ సమూహం మధ్యలో ఓ పదిహారేళ్ళ అమ్మాయి .... మురికిపట్టిన శరీరంతో చిరుగులు పడిన దుస్తులతో .... తైలసంస్కారం లేని జుట్టుతో....!

నేనెప్పుడూ ఆ పిల్లను చూడలేదు.

క్రొన్నేళ్ళుగా గమనిస్తున్న పాత మొహాల మధ్య ఆ పిల్ల నా కళ్ళకు క్రొత్తగా కనిపించింది.

ఆకారం అసహ్యంగా అగుపించినా - ఆపిల్ల మొహంలో నిబిడీకృతమైన అందం వుంది. ఎనాటమీలో ఎక్కడా లోపంలేదు-పుష్కలమైన శరీర సంపద!

ఈ ముష్టివాళ్ళ మధ్యకు ఆ అమ్మాయి ఎలా వచ్చింది? ఆ పిల్లకు అభ్యంగనమొనర్చి....పరిశుభ్రమైన బట్టల్ని ధరింపచేస్తే .... ఏ కాలేజీలోనో చదువుకుంటున్న అమ్మాయి అనుకుంటారే గానీ ముష్టిదని మాత్రం ఎవరూ అనుకోరు.

మరో పదినిమిషాల పాటు అక్కడే వుండిపోయాను. ఈలోగా విజయవాడనుండి వచ్చే ప్యాసింజర్ ట్రైన్ నర్సాపురం వెళ్ళిపోయింది.

ఆ పిల్లవేపు మరోసారి చూసి.... మెల్లిగా అక్కణ్ణుంచి కదిలి రోడ్ ఎక్కాను.

ఆ రోజు కాలేజీకి వెళ్ళానన్న మాటేగానీ నా ధ్యానంతా ముష్టిపిల్ల మీదే వుంది. లెక్చరర్ పాఠాలు చెపుతున్నా నా మనసంతా అదే వుంది.

క్లాసులో లేడీస్ వేపు వాణీ వుంటుందని.... పిరీడ్ అయ్యేలోగా మేమిద్దరం కనీసం పాతికసార్లయినా ఒకర్నొకరం చూపులతో మాట్లాడుకుంటామనే దృష్టి నాలో లేకుండా పోయింది.

నా కళ్ళ ముందు ముష్టిపిల్లే మెదులుతోంది.

లంచ్ బెల్ కొట్టారు.

క్లాసు బయటకు వచ్చి క్యాంటీన్ వేపు వెళ్తుంటే.... నా పక్కగా వాణీ! అప్పుడు గుర్తొచ్చింది వాణీ!

"ఏమిటి యివాళ అదోలా వున్నావు?" ఆమె అడిగింది.

"ఏంలేదు"

క్లాసులో నేనంటూ వున్నాననే విషయం నీకు గుర్తుందా?" నేను మౌనంగా వుండిపోయాను.

"ఎందుకలా వున్నావు-నాతో చెప్పకూడదా?"

చెప్తాను వాణీ....ఇప్పుడు కాదు సాయంత్రం బుక్‌స్టాల్‌కి వస్తావుగా అప్పుడు...." వాణీ! నావేపు అదోలా చూసి వెనుదిరిగి పోయింది.

ఆ సాయంత్రం వాణీ బుక్‌స్టాల్‌కి వచ్చింది. ముష్టిపిల్ల గురించి ఆమెకు చెప్పాను. ఈ విషయాన్ని వాణీ పెద్దగా పట్టించుకోలేదు.

## హోరుగాలి



సముద్ర తీరంలో
సూర్యాస్తమయాన్న
నీ రాకకై
ఎదురు చూసే
ఈ విరహాన్ని వేరు వేయలేవా
నీ ఎడబాటుకు
నా ఆత్మత
అలలలో కలిసి చెలరేగే
నా గుండెలలో
సుడిగాలి పుడులు
ఆపలేవా
నీ ఆగమనం కోసం
ఈ కెరటాలతో కలిసిపోతూ
ఎదురు చూసే నాకు
కనిపించలేవా
నన్ను కరుణించ రావా

—మల్లికార్జున్

మా యిల్లు రైల్వేగేటు సమీపంలోనే వుండటం మూలానా ఆ పిల్ల మరలా కనిపిస్తుందేమోనని నిద్రగన్నేరుచెట్టు దగ్గరచూశాను.

కనిపించలేదు.

గేటు సమీపంలోనే నా ఫ్రెండ్ సత్తిబాబు కిళ్ళీ షాపు వుంది. నాకేమీ వుబుసుపోని సమయాల్లో నేను ఆ కిళ్ళీషాపు దగ్గర కూర్చుంటూ వుంటాను.

ఆ ప్రక్కగా వున్న టీస్టాల్ దగ్గరకు తరచూ ముష్టివాళ్ళు వచ్చిపోతూ వుంటారు.

కిళ్ళీషాపు ఎదురుగానే శ్రీనివాసరావుగారి బుక్‌స్టాల్ వుంది.

ఆ రాత్రి పన్నెండున్నర వరకూ నేను కిళ్ళీషాపు దగ్గరే కూర్చుండిపోయాను.

ఎప్పుడూ వుత్సాహంగా, నవ్వుతూ కబుర్లు చెప్పేనేను-ఆ రోజు నిర్వికారంగా, మౌనంగా కూర్చుండిపోవడం సత్తిబాబుకి ఆశ్చర్యాన్ని కలిగించినట్లుంది.

"ఏమిట్రా అలా వున్నావు" వాడు అడగనే అడిగేశాడు.

"ఏం లేదు సత్తిబాబు"

"చూడ్రా చిన్నప్పట్నుంచి నువ్వు నాకు తెలుసు. ఏ సమయంలో నువ్వు ఎలా వుంటావో నాకు తెలీదంటావా? చెప్పు ఎందుకలా వున్నావు?"

"ఏం లేదురా.... ఈ రోజు ఉదయం నిద్రగన్నేరు చెట్టుకింద ముష్టివాళ్ళ మధ్య ఓ పదహారేళ్ళ అమ్మాయిని చూశాను...."

"ఆగాగు....ఆ పిల్ల అందంగా కూడా వుంది కదూ...."

"నువ్వు చూశావా?"

"చూశాను....ఆ పిల్ల గురించి నువ్వెందుకు ఆలోచించడం?"

"ఏమో నాకు తెలీదు...కానీ, ఆ పిల్ల ముష్టివాళ్ళ మధ్య వుండవలసింది మాత్రం కాదు."

"నిజమే కానీ ఒరేయ్....ముష్టి వాళ్ళకు పుట్టిన పిల్లలు ముష్టివాళ్ళే అవుతారు కదరా?"

మౌనంగా తలూపాను.

అంతలో అన్నపూర్ణ థియేటర్ సెకండ్ షో వదిలారు. గుంపు గుంపులుగా జనం బయటకు రావడంతో సత్తిబాబు బేరంలో పడిపోయాడు.

ఆ తిరువాత రోజు ఆ పిల్ల నాకు కనిపించలేదు. మరో రెండు రోజులు ఆమె నా మదిలో మెదిలింది.

అనంతర ఆమె నాకు అంతగా జ్ఞాపకం రాలేదు.

కాలేజీలో వాణీతో మాట్లాడడం....సాయంత్రాలు అనువైన చోట్ల మేమిద్దరం కలుసుకోవడం....చదువు గురించి, రాబోయే జీవితం గురించి, జరగబోయే మా పెళ్ళి గురించి మొదలగు కబుర్లలో పడిపోయే వాళ్ళం!

వాణీ నా పక్కన వుంటే ప్రపంచాన్నే మర్చిపోతాను. ఆమె నా సర్వస్వం....నా హృదయ స్పందన....నా గుండె గోడల మీద బలంగా ముద్రించుకు పోయిన నా ప్రేమ సామ్రాజ్యానికి రాణీ....నా వాణీ!

మరలా శనివారం వచ్చింది.

ఉదయం రైలింగ్‌కు ఆనుకొని నిలబడ్డాను.

అంతకు ముందే వాణీ ట్యూషన్‌కి వెళ్ళిపోయింది.

నా చూపులు నిద్ర గన్నేరు చెట్టు మొదట్లో నిలిచిపోయి....

అక్కడ....

నా అంచనాలను నిజం చేస్తూ ఆ పిల్ల.... మురికి మనుషుల మధ్యన కూర్చొని ఏవో కబుర్లు చెబుతోంది.

ఎంత చలాకీగా వుందని—నవ్వుతుంటే భలే అందంగా వుంది.

మట్టిలో కూడా మాణిక్యాలు వుంటాయి.

మాణిక్యాల్ని గుర్తించేది ఎవరు?

మళ్ళీ నా మనసంతా వికారమైపోయింది. మరో రెండు రోజుల వరకూ ఆ పిల్లే మనసులో మెదలడం....నేను పరధ్యానంగా వుండడం మామూలుగానే జరిగిపోయాయి.

కొన్ని రోజులు కాదు- కొన్ని నెలలే గడిచిపోయాయని చెప్పాలి.

ఆ పిల్ల ప్రతి శనివారం రావడం—ముష్టి వాళ్ళ గుంపుతో కలిసి అడుక్కోవడం.... మరలా తిరిగి వేరే వూరు వెళ్ళిపోవడం నేను గమనిస్తూనే వున్నాను.

ఫైనలియర్ ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నాయి.

చదువు మీద దృష్టి మళ్ళించాను.

వాణిని ఈ మధ్య ఎక్కువగా కలుసుకోవటం లేదు.

ఆమె కూడా చదువు మీదే ధ్యాస మళ్ళించింది.

ఎగ్జామ్స్ అయిపోతే యిక మాయిష్టం. ఎన్నిసార్లయినా కలుసుకోవచ్చు.... ఎన్ని కబుర్లయినా చెప్పుకోవచ్చు....

పరీక్షలవగానే ముందు నేను ఏదో ఉద్యోగం చూసుకోవాలి. ఆ తర్వాత పెళ్ళి విషయం యింట్లో కదపాలి.

మా యింట్లో తేలిగ్గానే ఒప్పుకుంటారనే నమ్మకం నాకుంది.

ఎటొచ్చీ వాణీ తరఫునే కొంచెం కష్టపడాలి.

రోజులు మామూలుగానే గడుస్తున్నాయి.

అనుకున్నట్టుగానే ఎగ్జామ్స్ అనుకున్న డేట్‌నే ప్రారంభమయ్యాయి. చాలా వుత్సాహంగా పరీక్షల్లో పాల్గొన్నాను.

వాణికూడా బాగానే రాస్తున్నదట!

ఈ ఎగ్జామ్స్ గొడవల్లోపడి నేను ముష్టిపిల్ల గురించి పట్టించుకోవడమే మానివేశాను.

చివరి ఎగ్జామ్ వ్రాసి కాలేజీబయటకువచ్చాను.

వాణీ యింకా వెలుపలకు రాలేదు.

ఫ్రెండ్స్‌తో కబుర్లు చెపుతూ క్యాంటీన్ దగ్గర నిలబడిపోయాను.

"అయ్యా ధర్మం-"

తలతిప్పిచూసి, ఒక్కసారిగావులిక్కిపడ్డాను.

ముష్టిపిల్ల - ఆమె పక్కగా ఓ ముసలివాడు.

అప్పుడు గుర్తొచ్చింది నాకు ఈ రోజు శనివారం అని!

ఆ పిల్లను యింత దగ్గరగా చూడ్డం యిదే ప్రథమం నాకు.

ఈ మాణిక్యానికి అంటిన మురికిని కడిగితే ఎంత స్వచ్ఛమైన తెల్లని కాంతితో మెరిసిపోవును కదా?

ఒక రూపాయి నోటు ఆమె పాత్రలోవేశాను. నావేపు అమితమైన కృతజ్ఞతతో చూసిందాపిల్ల.

"ఈ ముసలాయన నీకేమౌతాడు" అడిగాను.

"మా అయ్యబాబు...." సన్నని కంఠం.

"ఏం ముసలోడా కూతురికి పెళ్ళి చేయవా?"

"ఎందుకు సెయ్యను బాబు.... నిన్ననే సమ్మంధం కుదిరింది...."

"అల్లుడేం చేస్తాడు?"

"ఏం సేత్తాడు... యిదే వృత్తి బాబయ్యా.... అల్లుడు రోజూ పదిరూపాయల వరకూ అడుక్కొచ్చుకుంటాడు. మా గొప్ప సంపాదనలేండి ఎంతయినా నాకూతురు అదురుట్టవంతురాలు...." ముసలివాడు ఆనందంగానవ్వుకుంటూ ముందుకు అడుగువేశాడు.

ఆ పిల్ల సిగ్గుపడుతూ తండ్రిని అనుసరించింది.

నాలో ఎక్కడో చురుక్కుమన్న ఆవేదన.... ఈ అందమైన అమ్మాయి ఒక అడుక్కునే వాడికి పెళ్ళాం కాబోతున్నదా? ఎందుకో ఆ ఊహనే భరించలేక పోతున్నాను.

కాలేజీ అంతా దాదాపుగా ఖాళీ అయిపోయింది.

వాణీ కనిపించదే. ఇంకా లోపలే వుందా?

మరో అరగంట నిరీక్షణ....

లెక్చరర్లు కూడా బయటకు వచ్చేస్తున్నారు. వాచ్‌మేన్ గేటు మూసివేస్తున్నాడు.

వాణీ ఏమైంది? నన్ను కలుసుకోకుండా ఇంటికి వెళ్ళిపోయిందా? అలా జరగదే....ఏమైనా గానీ వాణీ వెళ్ళిపోయింది.

ముష్టిపిల్ల కనిపించి హృదయాన్ని భారం చేసింది.

వాణీ కనిపించక మనసును బరువుగాచేసింది.

భారంగా నడుచుకుంటూ బస్‌స్టాండ్‌వేపు వచ్చాను. సింహాద్రిగారి బుక్‌స్టాల్‌లో వీక్లీస్ కొంటుంటే నా చిన్ననాటి స్నేహితుడు వీరాస్వామిరెడ్డి కనిపించాడు.

"వాణీ ఇంతకుముందే ఇటు వెళ్ళింది" అన్నాడు వాడు.

నేను వులికిపాటుగా తలూపాను. ఇక్కడ చెప్పవలసిన విషయం ఏమిటంటే నా స్నేహితులందరికీ వాణీ తెలుసు - మా ఇద్దరి ప్రేమ గురించి తెలుసు.

"చూడు....నీకు చాలా కాలంగా ఓ విషయం చెప్పాలను కుంటున్నాను....నీకు ఎగ్జామ్స్ అని చెపితే బాధపడతావని ఇన్ని నెలలు నోరుమూసుకున్నాను".

"ఏ-అది అంత బాధాకరమైందా?"

"భరించశక్యంగాని బరువైంది కూడా"

వాడివేపు విచిత్రంగా చూశాను.

"ఈ బస్‌స్టాండ్‌లో అమూలగా ప్యాసింజర్స్ వెయిటింగ్ హాల్లో వాణీని నేను చాలాసార్లు చూశాను...." రెడ్డి అంటున్నాడు.

నా మెడమీద రోమాలు నిక్కబొడుచుకున్నాయి.

ఆమెతో ఓ యువకుడు మాటాడటం.... నమ్మలేకపోతున్నావా....కనీసం పదిసార్లయినా వాళ్ళిద్దరూ నా కంటపడ్డారు....మొదట్లో నేను పెద్దగా పట్టించుకోలేదు....ఆ తరువాత అనుమానించక తప్పలేదు".

"అనుమానించటమా వాణీని...." కీచుగా అరిచింది నా గొంతు.

"నీ క్షేమాన్ని కోరేవాణ్ణి....నేను చెప్పేది పూర్తిగా విను....ఆ యువకుడు ఎవరాని ఎంక్వయిరీ చేశాను. ఈ ఊళ్ళోనే బాగా డబ్బున్న వాళ్ళ అబ్బాయి .... కరెన్సీతో తడి కాళ్ళను తుడుచుకోగల కెపాసిటీ గలవాడు...."

"వాడు ఎక్కడుంటాడు? ఏంచేస్తుంటాడు?"

"ఏం వాడితో గొడవ పడతావా .... సిన్సియర్‌గా నేను చెప్పే సలహా ఏమిటంటే చేజారిపోతున్న దానికోసం ప్రాకులాడడం అవివేకం. గుండెను రాయిచేసుకో మిత్రమా...." అనేసి వీరాస్వామిరెడ్డి వెళ్ళిపోయాడు

స్థాణువునై నిలబడిపోయాను. ఎర్రగాకాల్చిన ఇనుపవూచలతో గుండెలమీద వాతలు పెడుతున్న అనుభూతి. నరనరాల్లోనూ పాదరసంలా పాకుతున్న వేదన తాలుకూ ప్రకంపనాలు!

నేను నిర్మించుకున్న ప్రేమసౌధాన్ని ఎవరో


FIRST NOVEL ON RACES
IN INDIAN LANGUAGES

Investigative
Sensational
novelist

SURYADEVARA
RAM MOHAN RAO



వెల రూ. 30/-

నవజ్యోతి పబ్లికేషన్స

(ఏలూరు రోడ్ * విజయవాడ-2)

ఫిరంగులతో కూల్చేస్తున్నారు. నా ప్రణయ పల్లకిని ఎవరో తగులబెడుతున్నారు.

ఇది నిజమా-?

వాణీ మరొక యువకుడితో....అపైపూహించలేను ... భరించలేను- భయంగా వుంది-బాధగా వుంది- దుఃఖం ముంచుకొస్తున్నది.

ఆ రాత్రి నిద్రపట్టలేదు.

ఆ మర్నాడు వాణీకోసం చూశాను- కనిపించలేదు- ఆమె యింటిచుట్టూ పిచ్చికుక్కలా తిరిగాను- కనిపించలేదు.

వరసగా వారం రోజులు గడిచిపోయాయి.

శనివారం రాత్రి నేను సత్తిబాబు కిళ్ళీషాపు దగ్గర అశాంతిగా కూర్చున్నాను.

"ఒరేయ్ యీ విషయం నీకు తెలుసా" సత్తిబాబు అన్నాడు.

ఏమిటన్నట్లు చూశాను.

"ముష్టిపిల్లకు పెళ్ళిరా."

"తెలుసు."

"పెళ్ళికొడుకు ఎవరో తెలుసా?"

"తెలీదు."

"ఒక కుష్టువాడురా...."

మనదీ ఒక బ్రతుకేనా-
కుక్కలవలె నక్కలవలె
సందులో పందులవలె
ముందు దగా వెనక దగా
కుడి ఎడమల దగాదగా!

"ఆ పిల్లకు యీ పెళ్ళి యిష్టమేనా?"

మూగ వీణకు తీగ కరువైతే
నా నరాన్నే తీగగా లాగి బిగించాను.

"ఇష్టమని మెల్లిగా అంటావేరా.... ఆ పిల్ల ఆనందంతో గంతులేస్తున్నదట.... కుష్టువాడికి ఆదాయం ఎక్కువటగా.... నీకు తెలీదురా వాళ్ళలో ఆదాయం ఎవరికి ఎక్కువగా వస్తుందో వాళ్ళనే పెళ్ళి చేసుకోడానికి ఆడవాళ్ళు యిష్టపడతారట.... అంతేగానీ కుంటి, గుడ్డి, కుష్టు అని చూడరు.... పైసాలో జీవితాన్ని వెదుక్కునే మనుషులకు లోకజ్ఞానం వుండదురా...."

ఆ నరం కూడా దారంలా తెగిపోతే-

ఈ మూగవీణను ఎలా పలికించను ప్రభూ!

ఇక ఎక్కువసేపు అక్కడ కూర్చోలేకపోయాను- పరుగులాంటి నడకతో యింటికి చేరుకొని మంచం మీద బోర్లా పడ్డాను.

నా కళ్ళలోంచి నీళ్ళు.... బొట్లుబొట్లుగా!

జీవితంలో మొదటిసారిగా ఏడుస్తున్నాను.

ఈ కన్నీళ్ళు ఎవరికోసం ఖర్చు చేస్తున్నాను.

వాణీ కోసమా?

ముష్టిపల్ల కోసమా?

విరాగినైపోయాను- రోడ్లమీద పడి పిచ్చివాడిలా తిరుగుతున్నాను. నిద్రలేదు తిండి లేదు. నా వెనుక ఆందోళనపడే నా శ్రేయోభిలాషులు....తోడబుట్టిన వాళ్ళు....తల్లిదండ్రులు!

ఎవరు తీర్చగలరు నా ఆవేదన్ని....

ఏ శస్త్రకారుడు చికిత్స చేయగలడు ఈ గుండె కోతకు!

వాణీ జాడలేదు.

మనశ్శాంతి కోసం గుడికి వెళ్ళాను.

క్షీరా రామలింగేశ్వర స్వామివారిదేవాలయం- ఎన్నోసార్లు ఈ దేవాలయంలో నేనూ వాణీ కలుసుకున్నాం!

నాకు భగవంతుడి మీద నమ్మకం లేదు.... వాణీకి నమ్మకం ఎక్కువ.

భక్తుల సందడితో దేవాలయం రద్దీగానే వుంది. ప్రాంగణంలో ఆ మూలగా కూర్చుండిపోయాను.

నాలో ఏవేవో ఆలోచన్లు

సమయం ఎంతయిందో తెలీదు,

హఠాత్తుగా....

నా గుండెల్లో చిన్న కుదుపు....

నా కన్నుల ముందు మెరుపు....

"వాణీ" అంతరాంతరాళాల్లోంచి తన్నుకొచ్చిన కేక గొంతుదాటి ప్రాంగణాన్నంతా ప్రతిధ్వనింప చేసింది.

నావేపు ఎన్ని జతల కన్నులు తొంగి చూశాయో నేను గమనించ లేదు గానీ నాకు కావలసిన కళ్ళు మాత్రం ఆగి నన్ను పరికించి, భయంగా, ఆందోళనగా చూశాయి.

ఒక్క ఉరుగున ఆమె ముందుకు చేరుకున్నాను.

వాణీ శిలలా నిలబడిపోయింది.

ఇన్నాళ్ళూ ఏమైపోయావ్....ఎక్కడికెళ్ళిపోయావ్—చెప్పు ఎందుకు నన్ను తప్పించుకు తిరుగుతున్నావ్?" ఆమె భుజాల్ని పట్టుకొని కుదిపేస్తూ నేను

ఆమె నా చేతుల్ని విదిపించుకొని అంది....

"క్షమించు....ఇంకెప్పుడూ నన్ను ఇలా పలకరించకు."

"ఏం....ఎందుకని?"

క్షణకాలం ఆగి అంది.... "నా పెళ్ళి నిశ్చయమై పోయింది."

ఎంత దూరం పరిగెత్తినా వెంటాడిన పిడుగు పాదాల ముందే పడింది. దాహం కోసం చెర్వులోకి దిగితే నీళ్ళన్నీ విషమైపోయాయి. నీడ కోసం చెట్టు క్రిందకు చేరితే కొమ్మ విరిగి నెత్తిన పడింది

"....ఎ....వ... రి....తో...."

"నన్ను ప్రేమించిన వాడితో....

"నిన్ను ప్రేమించింది నేను కాదా?"

"కావొచ్చు....కానీ....అతను...."

"బాగా డబ్బున్న వాడు.... నిన్ను కార్లల్లో తిప్పగలడు....కరెన్సీ మీద నడిపించగలడు."

"తెలుసుకున్నావన్న మాట....నిజమే....నా పెళ్ళి అతనితోనే జరుగుతుంది.... జీవితాన్ని కమర్షియల్‌గా ఆలోచించాను....నేను ఎన్నుకున్న మార్గమే మంచిదనిపించింది" వెళ్ళిపోయింది.

వాణీ నా జీవితంలోంచి వెళ్ళిపోయింది. ఆమెను ఆపడానికి నేను ప్రయత్నించలేదు. నన్ను ఒంటరివాణ్ణి చేసి....నిర్దాక్షిణ్యంగా నిప్పుల్ని వెదజల్లి మరలిపోయింది.

ఆ తరువాత రోజుల్లో-

రోజూ ఉదయం రైలింగ్ మీద కూర్చుంటూనే వున్నాను.

ఇక స్టేషన్ రోడ్ వెంబడి వాణీరాదు.

నా ముందున్న రైలు పట్టాల మీంచి ఎన్నెన్నో రైళ్ళు వెళ్ళిపోతూనే వున్నాయి.

నిద్రగన్నేరు చెట్టుకింద వుండే ముష్టి పిల్ల అల్లంతదూరాన కనిపించే పాకలోకి మకాం మార్చింది.

కుష్టువాడితో దాని కాపురం ఖుషీగానే వుంది కాబోలు.

మరివాణీ?

ఆమెకేం? కాసులమీద కాపురం చేస్తున్నదిగా?

ఎప్పుడైనా నేను కుళాయి చెరువువేపు వెళ్ళినప్పుడు, రోడ్ మీదకు దూరంగా కనిపించే మోడ్రన్ బిల్డింగ్‌లోకి నిర్వికారంగా చూస్తూ వుంటాను.

వాణీ కాపురం ఆ బిల్డింగ్‌లోనే!

ఓ పిడావి తరువాత-

నేను గమనించిందేమిటంటే....

ముష్టిపిల్ల వంటినిండా కుష్టు!

వాణీ వంటి నిండా కనకం..!! ●

